క్లుప్తంగా

గ్రామ వనరులపై అవగాహన



తెలకపల్లి: మండలంలోని గౌరెడ్డిపల్లిలో గ్రామ వనరులపై గురువారం పాలెం వ్యవసాయ కళాశాల రావేప్ విద్యార్థులు గ్రామీణ భాగ స్వామ్య విశ్లేషణాత్మక సదస్సును నిర్వహిం చారు. ప్రధాన వీధులలో గ్రామపటాన్ని వేసి గ్రామ వనరులను అవగాహన కల్పించారు. సోషల్ మ్యాప్, వనరుల చిత్రపటం, కాలాను గుణ క్యాలెండర్, కాలక్రమం, తదితర పటాల ద్వారా రైతులకు, గ్రామస్తులకు గ్రామంలోని వనరులను వివరించారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా కలిగే ఫలి తాలను తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ రమే ష్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత, రైతులతోపాటు రావేప్ విద్యార్థులు నవ్య, నిఖిత, కావ్య, సాత్విక, ఎస్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

సింగోటం రామన్నకు నివాళి

కొల్లాపూర్: మండలంలోని సింగోటం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు రామన్న దశదినకర్మను గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావుతో పాటు ఆపార్టీ నాయకులు శేఖర్‌గౌడ్, సాయికృష్ణగౌడ్ తదితరులు, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, సీపీఐ నాయకుడు మామిడిచెట్ల వెంకటస్వామి, బీఆ ర్‌ఎస్ నాయకుడు యాదన్నగౌడ్, బీసీ ఐక్యవే దిక రాష్ట్ర నాయకుడు కట్టా శ్రీనివాసులు, తది తరులు రామన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పట్ట ణంలోని శివగంగ యూత్ అసోసియేషన్ నాయకులు స్థానికులకు అన్నదానం చేశారు.

ఏటీఎం లేక అవస్థలు

కోడేరు: మండల కేంద్రంలో ఏటీఎం లేక ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మండలంలోని ఏపీజీవీబీ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఉన్నా ఏటీఎం కేంద్రం ఏర్పాటు చేయలేదు. దీంతో ఆ బ్యాంక్‌ల ఖాతాదారులు డబ్బుల కోసం అవస్థలు పడు తున్నారు. గతంలో ఇండియన్ ఏటీఎం కేంద్రం ఉండేదని ఇది కూడా ఏడాది కిందట తీసివే శారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏటీ ఎం సెంటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు, ప్రజలు కోరుతు న్నారు.

24 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

కోడేరు: మండల కేంద్రంలో ఈనెల 24 నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ అర్చకులు రాఘవేంద్రశర్మ తెలి పారు. 24న సుప్రభాతం, గణపతిపూజ, పుణ్యాహచనం, అఖండ దీపారాధన, నవగ్రహ పూజ, అవహీత ఆరాధన, మహామంగళ హారతి, మంత్రపుష్పం, 25న సుప్రభాతసేవ, వేంకటేశ్వరస్వామి మహాభిషేకం, అలంకారం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, మహామంగళహారతి, అన్న దానం ఉంటుందని వివరించారు. అదేవిధంగా 26న సత్యనారాయణస్వామి వ్రతం, మహా మంగళహారతి, స్వామివారి ఊరేగింపు తదితర పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కేసు నమోదు

ఉప్పునుంతల: కోర్టు ఆదేశాల మేరకు నిందితు లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లెనిన్ పేర్కొన్నారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం మం డల కేంద్రం శివారులో తోళ్ల అంజమ్మకు వ్యవ సాయం పొలం ఉంది. బాధితురాలు పొలం లో ఎడ్ల చిన్నబచ్చన్నగౌడ్, పెద్ద బచ్చన్నగౌడ్, ఆర్ మల్లారెడ్డితోపాటు మొత్తం ఏడు మంది 2023 అక్టోబర్ 3న రాత్రి అక్రమంగా ప్రవేశిం చి హద్దు రాళ్లను తొలగించారు. అదేవిధంగా ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశారు. బాధితురాలు అడ్డుతగలడంతో ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ విషయమై బాధితురాలు కోర్టును ఆశ్రయిం చింది. గురువారం కోర్టు ఆదేశాలపై నిందితు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

జేఈఈ మెయిన్స్ గురుకుల విద్యార్థులు ప్రతిభ

బిజినేపల్లి: మండల కేంద్రంలోని సాంఘిక సం క్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్మీడి యట్ చదువుతున్న విద్యార్థులు అనిల్, రామ కృష్ణ జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించి నట్లు ప్రిన్సిపాల్ సుమతి ఒక గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలి పారు.

క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ

లింగాల: సేవాలాల్ జయంతిని పురస్కరించు కొని కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు పూజారి వెం కటయ్య గురువారం రామాలయం యూత్ క్రికెట్ టీంకు టీ షర్టులను పంపిణీ చేశారు. క్రీడాకారులకు అండగా ఉంటామన్నారు. కార్య క్రమంలో క్రీడాకారులు, యువకులు పాల్గొ న్నారు.

పస్తులు ఇంకెన్నాళ్లు?

- విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కరువు
- బిల్లులు అందక వంట చేయని ఏజెన్సీలు



తిరుమలాపూర్‌లో నిరుపయోగంగా ఉన్న వంట గది

పెద్దకొత్తపల్లి: పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకానికి శ్రీకారం చుట్టింది. సర్కార్ లక్ష్యం బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణం గా బడుల్లో మధ్యాహ్న భోజనం చేసే ఏజెన్సీ నిర్వా హకులకు బిల్లులు మంజూరు చేయడం లేదు. రోజు రోజుకు అప్పులు అధికం కావడంతో వంట కార్మి కులు వంట చేసేందుకు ముందుకు రావడం లేదు. కొన్నాళ్ల పాటు మధ్యాహ్న భోజనం పథకం సజావుగా సాగినా గత ఐదు నెలల నుంచి వంట చేసేవారే కరువయ్యారు. దీంతో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఎప్పుడు వడ్డిస్తారో తెలియక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఐదు నెలలు గడవడంతో చేసేదేమీ లేక విద్యార్థులు ఇంటి నుంచే టిఫిన్ బాక్స్‌లు తెచ్చు కుంటున్నారు.



దేవల్‌తిరుమలాపూర్ ఉన్నత పాఠశాల

మధ్యాహ్న భోజనం వడ్డించని పాఠశాలలు

చంద్రకల్ ఉన్నత పాఠశాల, ముష్టిపల్లి ఉన్నత పాఠ శాల, దేవల్‌తిరుమలాపూర్ ఉన్నత పాఠశాల, ముష్టిపల్లి ప్రాథమిక పాఠశాల, పెద్దకొత్తపల్లి అంబే డ్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భో జనం వడ్డించడం లేదు. చంద్రకల్ ఉన్నత పాఠశా లలో 132 మంది విద్యార్థులు, ముష్టిపల్లి ఉన్నత పాఠశాలలో 155 మంది విద్యార్థులు, దేవల్‌తిరుమ లాపూర్ ఉన్నత పాఠశాలలో 125 మంది విద్యా ర్థులు, ముష్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో 185 మం ది విద్యార్థులు, పెద్దకొత్తపల్లి అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 68 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు.

నిర్వాహకులు ముందుకు రావడం లేదు

మండల వ్యాప్తంగా ఐదు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు కావడం లేదు. వంట ఏజెన్సీ నిర్వాహకులకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో వంట చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో ఆయా పాఠశా లల్లో భోజనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నది వాస్తవమే. సమస్యను ఉన్నతాధికా రుల దృష్టికి మరోసారి తీసుకెళ్తా.

– చంద్రుడు, ఎంఈఓ

ఘనంగా సేవాలాల్ జయంతి



చారకొండ సారంబండ తండాలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

బల్మూర్: మండలంలోని కొండనాగుల ఉమామహే శ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సంత్ సేవాలాల్ 285వ జయంతిని బంజారా అధ్యాప కుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా.రామచంద్రం, సాబేరాకాతూన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

దోమలపెంట: ఈగలపెంటలోని విద్యుత్తు కళా భారతి ప్రాంగణంలో గిరిజన విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వ హించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. రెడ్యానాయక్, పాండు, బిక్కులాల్, నానుచౌహాన్, లింబ్యా, మత్రు, హనుమ, భీమ్లా తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని సారంబండ తండాలో సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, సేవాలాల్ చిత్రా పటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొని యాడారు. కార్యాక్రమంలో భీందాస్ నాయక్, రం జా, బిచ్య గన్సిరాం, గోబ్రీయా, శ్రీను, రాములు, జైరాం, శుక్రు, జాంజు తదితరులు ఉన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సేవాలాల్ చిత్రపటానికి నాయకులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస రాథోడ్, శంకర్‌రాథోడ్, బాలాజీ నాయక్, శంకర్‌నా యక్, దేవేందర్, రాజునాయక్, రాందాస్ తదిత రులు పాల్గొన్నారు.



బల్మూరు మండలం కొండనాగుల డిగ్రీ కళాశాలలో



ఈగలపెంటలో..

నులిపురుగుల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు మంజుభార్గవి

చారకొండ: ప్రతి ఒక్కరికి నులి పురుగుల నివార ణపై అవగాహన ఉండాలని వైద్యాధికారి మంజు భార్గవి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో ఆయా శాఖల అధికా రుల, సిబ్బందిలో నులి పురుగుల నివారణపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా వైద్యాధికారితో పాటు ఎంఈఓ శంకర్ నాయక్ హాజరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయ లకు, ఏఎన్‌ఎంలకు, అంగన్‌వాడీ టీచర్లకు నులిపు రుగుల నివారణపై అవగాహన కల్పించారు. అనం తరం వైద్యాధికారి మాట్లాడుతూ ఈనెల 20న అల్బెండజోల్ పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమం లో డివిజనల్ ఉప వైద్యాధికారి భీమా నాయక్, సీహెచ్‌ఓ శేఖర్ రెడ్డి, హెచ్‌ఈఓ ఎన్‌డీవీ చారి, అంగ న్‌వాడీ టీచర్లు, ఎన్‌ఎంలు తదితరులు ఉన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి



ఖాతాదారులకు సూచనలిస్తున్న మేనేజర్ పవన్‌కుమార్

బల్మూర్: సైబర్ నేరగాళ్లతో ఖాతాదారులు అప్ర మత్తంగా ఉండాలని యూనియన్ బ్యాంక్ మెనేజర్ పవన్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో ఖాతాదారులకు బ్యాంక్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లు, లింక్‌లను స్వీకరించవద్దని సూచించారు. యూనియన్ బ్యాంక్‌లో రైతు, గృహ, ఇతర వ్యాపార, బంగారం రుణాల కోసం ఖాతాదా రులు నేరుగా బ్రాంచ్‌లో సంప్రదించి వివరాలను తెలుసుకోవాలని, దళారులను నమ్మి పోసపోవద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ సబ్‌మెనేజర్ ఉమామహేశ్వర్, క్యాషియర్ వంశీ, సిబ్బంది , ఖాతాదారులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి



నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న బిజ్జ శ్రీనివాసులు



కొల్లాపూర్‌లో బైక్ ర్యాలీలో నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఈ నెల 16న దేశవ్యాప్తంగా చేపడుతున్న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవం తం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు బిజ్జ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక లక్ష్మణాచారి భవనంలో నిర్వహించిన ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు మారేడు శివశంకర్, కార్యదర్శి కె శివకృష్ణ, బాలపీరు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని కార్వంగలో ఈజీఎస్ పథ కంలో పనిచేస్తున్న కూలీలతో కలిసి సమ్మెకు సంబం ధించిన కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భాస్కర్ విడుదల చేశారు. కార్య క్రమంలో లక్ష్మమ్మ, రంగయ్య, వెంకటయ్య, నాగరా జు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనే యులు ఒక ప్రకటనలో కోరారు.

కొల్లాపూర్: వామపక్ష కార్మిక సంఘాలు చేపట్టిన భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజాబంగ్లా వద్ద బైక్ ర్యాలీని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల్లో బైక్‌ర్యాలీ కొనసా గింది. నాయకులు సలీం, తారాసింగ్, రామకృష్ణ, విజయ్, నర్సింహ్మ తదితరులున్నారు.

ముగిసిన వారోత్సవాలు



యంగంపల్లిలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న అధికారులు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు గురువారంతో ముగిశాయని ఎంపీఓ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. యంగంపల్లిలో మురుగుకాలువలను కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రామీణ పారి శుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించి సమ స్యలను గుర్తించామన్నారు. గ్రామాల్లో గుర్తించిన సమస్యలను విడుతల వారిగా పరిష్కరిస్తా మన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే వివిధ పన్నులను వందశాతం వసూలు చేయడంతో పాటు పైప్‌లైన్ల లీకేజీలను అరికడతామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరాలయ అభివృద్ధికి కృషి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు

అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్ అన్నారు. గురు వారం భోగమహేశ్వరంలో పంచలింగాల దేవాల యాన్ని పరిశీలించారు. అభివృద్ధి పనులు, మిగిలిన పనుల కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏఈ బాలయ్య, సహాయకులు సంజీవ్‌కుమార్, ఈఓ శ్రీనివాసరావు సమక్షంలో అంచనాలు వేశారు. అలాగే కల్యాణమండపం పునరుద్ధరణ కోసం పరిశీ లించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొ న్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



ప్యాడ్లను అందజేస్తున్న ఆనంద్‌గౌడ్

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. కార్యక్రమంలో కరుణ, శారద, శిల్పి, రవిగౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లిలో సూర్య దేవాలయ ఆవరణలో గురువారం సూర్యనారా యణ స్వామి పంచమ వార్షికోత్సవం సంద ర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయం నుంచే స్వామి వారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు, ఆలయానికి చేరుకున్న అనంతరం అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులచే సూర్యనారాయణ ఆదిత్య పారాయణం, స్వాకార యజ్ఞం, పూర్ణాహుతి తదితర కార్యక్ర మాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం స్వామి కల్యాణం నిర్వహిస్తామని నిర్వాహకులు వెంక టస్వామి, భాస్కరాచారి తెలిపారు. కార్యక్ర మంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి స్పందించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక పట్టణంలోని శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాల యాజ మాన్యం తీరుపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావే శంలో మాట్లాడారు. కళాశాలలో పర్యావరణం, పరీక్షల పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర అదనంగా రూ.1000 లు వసూలు చేస్తూ దోపిడీకి పాల్ప డుతున్నారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వ కుంటే పరీక్షలో ఫెయిల్ చేస్తామని బెదిరిస్తు న్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కార్తీక్, రామకృష్ణ, రాజేష్ పాల్గొ న్నారు.

'మా భూమిని ఇప్పించండి'

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోలులో సర్వే నెంబర్ 62లో గల భూమిని కొందరు కబ్జా చేసి కంచెలు ఏర్పాటు చేసుకున్నారని మహిళలు కొన్ని రోజుల కిందట ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ హిమబిందు, సర్వేయర్ జావిద్‌లు గ్రామానికి చేరుకొని సర్వే నంబర్లు పరిశీలించి కంచెను పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికా రులు, జటప్రోలు గ్రామస్తులు పాల్గొన్నారు.

విలేకరి నుంచి రక్షణ కల్పించాలి



నాగర్ కర్నూల్: బిజినేపల్లికి చెందిన ఓ విలేకరి నుంచి రక్షణ కల్పించాలని పాలెం తాజా మాజీ సర్పంచ్ భర్త గోవిందు నాగరాజు, అక్రమ్, స్టార్ రాజు, కిమ్యా తండా మాజీ సర్పంచ్ ఆంగోతు మంజుల, పాలెం గ్రామా నికి చెందిన బాగరి మంజులలు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని దేవకీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. ఉద్యోగాలు, సంక్షేమ పథకాల మంజూరు కోసం విలేకరి డబ్బులు వసూలు చేసేవారని ఆరోపించారు. చిట్టీల పేరుతో అనేక మందిని మోసం చేశారన్నారు. ప్రశ్నించిన వారిపై కులం పేరుతో కేసులు నమోదు చేస్తామని బెదిరించడంతో బాధి తులు ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక హత్య కేసులో తమను ముద్దాయిగా వార్తలు రాయడం వాటిని సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయడం తో వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతిందని పేర్కొ న్నారు. మరో బాధితురాలు కిమ్య తండా తాజా మాజీ సర్పంచ్ ఆంగోతు మంజుల మాట్లాడుతూ తన భర్త కృష్ణ నాయక్ మృతికి విలేకరి వేధింపులే కారణమని వివరించింది. విలేకరిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో స్టార్ రాజు, అక్రమ్ తదితరులు తమ ఆవే దనను వినిపించారు

మహిళ అదృశ్యం

ఉప్పునుంతల: మండలంలోని గువ్వలోనిప ల్లికి చెందిన వివాహిత గంట కవిత అదృశ్య మైన ఘటనపై గురువారం కేసు నమోదైంది. ఎస్‌ఐ లెనిన్ వివరాల ప్రకారం ఈనెల 14న గంట కవిత కూరగాయల కోసం బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగిరాకపోవడంతో బంధు వులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలువలేదు. దీంతో గురువారం ఆమె భర్త గం ట తిర్పతయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

మసీదు భవన నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్

పెద్దకొత్తపల్లి: మండలంలోని వెన్నచర్లలో నూతన మసీదు భవన నిర్మాణానికి గురువారం మత పెద్దలతో కలిసి ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ భూమి పూజ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంకు ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. నక్కలపల్లి, జొన్నలబొడుగ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, ఎంపీటీసీ రవికుమార్, బాలింగం, శ్రీధర్‌రెడ్డి, రాములు, నాగేంద్రం, సుదర్శన్, నిరంజన్, ఖాజ, సలీం, దండు నర్సింహా, చంద్రయ్య, మల్లేష్, కుర్మయ్య, బద్య నాయక్, ధర్మేందర్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి



తాడూరు- ఉప్పునుంతల రోడ్డు

ఉప్పునుంతల: మండల కేంద్రం నుంచి తాడూరు వరకు ఉన్న బీటీ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతు న్నారు. బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు కమ్ముకొని కొన్ని చోట్ల డొంకగా మారింది. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మూల మలుపుల వద్ద చెట్లు కమ్ముకొని ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించక తృటిలో ప్రమాదాలు తప్పిపోతున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. తాడూరు శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి గ్రామం వరకు రోడ్డుపైనే ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్‌లతో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రం నుంచి ఈ రోడ్డు మార్గంలోనే తాడూరు, కొరటికల్, వెల్టూర్, లత్తీపూర్, గువ్వలోనిపల్లి, పెనిమిళ్ల వరకు రాక పోకలు కొనసాగిస్తారు. ఏడేళ్ల క్రితం బీటీ రోడ్డుగా అభివృద్ధి చేసి తిరిగి పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయడానికి శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఉద్యోగాలు పొందిన యువతకు సన్మానం



సన్మానిస్తున్న శాలివాహన సంఘం నాయకులు

ఉప్పునుంతల: మండల కేంద్రంలో ఇటీవల కానిస్టే బుల్ ఉద్యోగాలు పొందిన శాలివాహన (కుమ్మరి) యువకులు మధనాగుల వేణుగోపాల్, మల్లేష్, మాడ్గుల శివతో పాటు అదేవిధంగా పోస్టల్ డిపార్టు మెంట్‌లో ఉద్యోగం పొందిన మధనాగుల అను శ్రీని సన్మానించారు. గురువారం మండల కేంద్రం లో శాలివాహన సంఘం సమావేశం నిర్వహిం చారు. అదేవిధంగా కుమ్మర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న యువకులు మధనాగుల వెంకటేష్, గణేష్‌లను సత్కరించారు. శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు ఊరుకొండ రఘుబాబు, నాయ కులు అంజనేయులు, జంగయ్య, జగదీష్, రాజశే ఖర్, వెంకటేష్, వెంకటయ్య, శ్రీను, బంగారయ్య, వాసు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కోఆర్డినేటర్‌గా కేతూరి వెంకటేష్



కొల్లాపూర్: పాన్‌గల్ మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కేతూరి వెంకటేష్ ఏఐసీసీ ఓబీసీసెల్ జాతీయ కోఆర్డినే టర్‌గా రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్‌లు ఉత్త ర్వులు విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషిచేస్తానని ఆయన వెల్లడిం చారు.